డబ్బుతో ఎంతో అవసరం వున్న ఆ గజదొంగ చేతులారా ముప్ఫయివేల రూపాయిలను ఎందుకు వొదులుకున్నాడు?

# దంతూరి పండరినాధ్ కధ


## ది బెట్

గజదొంగ గంగాధర్ జైలునుండి విడుదలై రెండు రోజులయింది. చాలా సాధారణమైన మనిషిలా కనిపిస్తాడు. మామూలు ఎత్తూ లావూ నున్నగా గీసుకున్న గెడ్డం, సన్నటి మీసకట్టు, చిన్నగా కత్తిరించుకున్న జుట్టు, పాంటూ ఇన్‌షర్టూ, స్పోర్ట్ షూస్.... కొత్తగా చూసిన వాళ్ళెవరూ అతడో గజదొంగ అనుకోడు.

పరిచయం ఉన్నవాళ్ళు అతనికి భయపడటానికి రెండు కారణాలున్నాయి. ఒకటి— అతని దగ్గర ఎప్పుడూ కత్తి వుంటుంది. రెండోది— దాన్ని అతడు నిర్దయగా వాడుతాడు. అతణ్ణి మెచ్చుకోవటానిక్కూడా రెండు కారణాలున్నాయి. ఎలాంటి ఇనప్పెట్టైనయినా ఎలాగోలా తెరుస్తాడనేది మొదటి కారణమయితే, దొంగతనం కోసం పథకాలు వేయడం, నిజాయితీగా ఉండటం రెండో కారణం. అన్నిటినీ మించి ఒకరి చేతికింద పనిచేయడం అతనికిష్టం ఉండదు.

'హిల్‌టాప్ బార్'లో రంగురంగుల లైట్లలో మెరిసిపోతూ వగలు కురిపిస్తున్న డాన్సర్లు, పాశ్చాత్య సంగీతం వినిపిస్తున్న స్వదేశీ 'ఆర్కెస్ట్రా', అక్కడక్కడ కూర్చున్న అందమయిన అమ్మాయిలూ... ఇవేమీ పట్టించుకోకుండా అతడు సిగరెట్ తర్వాత సిగరెట్ కాలుస్తూ రెండు బీర్లు పూర్తిచేశాడు.

బిల్లు చెల్లిస్తూ 'పర్సు'లో చూసుకున్నాడు. మరో ఆరువందల ఏభై ఉంది. తన దగ్గర అంత తక్కువ డబ్బుండే సమయాలు తక్కువ. ఆరునెళ్ళ జైలు జీవితంలో కష్టపడి సంపాదించిన డబ్బది. నవ్వుకున్నాడు. ప్రప



ంచంలో ప్రతిచోటా కష్టాన్ని దోచుకుంటారు. చివరికి జైల్లోకూడా! బయటయితే ఆమాత్రం కష్టానికి కొన్ని రెట్ల డబ్బునెవరయినా సంపాదించుకోగలరు. తనయితే... ఎంత సంపాదించేవాడో.

వెయిటర్‌కి 'టిప్' వదిలి గుమ్మంవైపు నడిచాడు కొన్ని అడుగులు వేసేలోగా వెనకనుండి అతని భుజంమీద ఎవరిదో

చేయిపడింది. అలాంటి సందర్భాల్లో అతనికి ముందు గుర్తుకొచ్చేది పోలీసులు! కాని ఈసారి పోలీసులు గుర్తుకురాలేదు. ఎందుకంటే వాళ్ళు చేయివేయడం అంత మర్యాద ఉండదు. పైగా మెత్తటి చేయి ఆడవాళ్ళు వాడే లేత పరిమళం సెంటు వాసన!

తిరిగి చూశాడు.

కరెక్ట్! ఓ అందమైన అమ్మాయి. కాటుక కళ్ళు, సన్నటి కనుబొమ్మలు, బాబ్డ్ హెయిర్, చెబ్బీ చీక్స్, రోజీ లిప్స్... చాలా అందమైన మొహం. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో బలవంతంగా కొట్టిపడేసిన ఎద, మంచి ఎత్తు, షేప్లీ బాడీ...

ఆమె చిన్నగా నవ్వింది 'మీతో కాస్త మాట్లాడాలి'.

గంగాధర్ కళ్ళు చిట్లించి చూశాడు. ఆ చూపులో 'ఏం మాట్లాడాలి? మీరెవరు? నేనెలా తెల్సు?'లాంటి ప్రశ్నలన్నీ ఉన్నాయి.

"దయచేసి అలా టేబిల్ దగ్గరకొస్తారా? చిన్న బిజినెస్..."

కొత్తవాళ్ళతో 'బిజినెస్' అంటే కొరివితో తల గోక్కున్నట్టే! బట్ నాట్ ఆల్వేస్... పైగా అందమైన అమ్మాయి!

"పదండి" అన్నాడు.

అతణ్ణి టేబిలుదగ్గరకు తీసుకెళ్ళింది. అక్కడ మరో వ్యక్తి కూర్చున్నాడు. డిమ్‌లైట్‌లో అతని తెల్ల లాల్చీ, బట్టతల, కళ్ళద్దాలు, నోట్లో సిగార్, చేతిలో విస్కీగ్లాస్... మరో చేత్తో కరచాలనం చేసి 'కూర్చో' మన్నట్లు ఓ చెయిర్ చూపించాడు.

"నువ్వెళ్ళిపో" అన్నాడు ఆమెకేసి.

ఆమె అందంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది.

'తనతో అతనికి పనుంది. కాని ఆమెకు కాదు. తన అవసరం సాధారణంగా ఎలాంటి వాళ్ళకొస్తుందో తెలుసు. ఈ ఖరీదయిన మనుషులు బురదలో ఉన్నప్పటికీ తామరపువ్వుల్లా శుభ్రంగా ఉండాలనుకుంటారు. చాలామందిని చూశాడు.

ఓ గ్లాసందిస్తే తీసుకున్నాడు. కాని తాగలేదు. కొత్తవాళ్ళిచ్చే డ్రింక్స్ వెంటనే తాగడం గానీ, వాళ్ళతో ఎక్కువ మాట్లాడటం కాని అతనికి అలవాటు లేదు.

ఆ వ్యక్తి సిగార్‌ని 'యాష్ ట్రే'లో దులుపుతూ ఆసక్తిగా ముందుకు వంగాడు.

"ఏవేవో అనవసర విషయాలు మాట్లాడుతూ మనిద్దరి సమయం వృధా చేయడం నాకిష్టం లేదు. అందుకని నేరుగా విషయానికొద్దాం" అన్నాడు.

అతని పద్ధతి నచ్చింది. "చెప్పండి" అన్నాడు.

"ఈమధ్యే జైలునుండి వచ్చారు కాబట్టి మీకు డబ్బు అవసరం ఉంటుంది. నా దగ్గర డబ్బుంది"

".....''

"వెంటనే ఓ పదివేలు సంపాదించే మార్గం చెప్తాను"

"ఏమిటా మార్గం?"

"ఓ ఇనప్పెట్టె తెరవాలి"

గ్లాసు టేబిలుమీద పెట్టాడు గంగాధర్. "సారీ మిగతా వివరాలు అవసరం లేదు. మీరెవరో తెలీదు కాబట్టి ఏ 'ఆబ్లిగేషనూ' లేదు. మరొకరిని చూసుకోండి" లేవబో

యాడు.

''ప్లీజ్ కూర్చోండి'' అభ్యర్థనగా అన్నాడు.

''ఒకరికింద పనిచేయడం నా నైజం కాదు''

''బట్... మీ అవసరం నాకుంది'' అని దగ్గాడు పొడిగా... మర్యాదగా, చిన్నగా. గడ్డిపోచ గొంతుకడ్డం పడ్డప్పుడు గొరె్రి దగ్గినట్టు.

అప్పుడే వచ్చిన వెయిటర్ టేబిలుమీద జింజర్ చికెన్, వెజిటబుల్ సలాడ్ సర్దిపోయేవరకు ఇద్దరూ మాట్లాడుకోలేదు.

మౌనంగా అతణ్ణే గమనించసాగాడు గంగాధర్. అతని 'బట్టతల' గుడ్డిలైటులో కూడా మెరుస్తోంది. కోడిగుడ్డంత నున్నగా, కోడిగుడ్డు జన్మస్థలమంత అందంగా ఉందా తల' తన ఆలోచనకి నవ్వుకున్నాడు.

అతడన్నాడు 'నేను అపరిచితుణ్ణే కాబట్టి మీరు నిరాకరించడంలో ఆశ్చర్యం లేదు. కాని, నన్ను నమ్మొచ్చు. విషయం చాలా రహస్యంగా ఉండాలనుకున్నాను కాబట్టి మధ్యవర్తుల సహాయం తీసుకోలేదు. మూడునెల్ల అన్వేషణ తర్వాత మీరు మాత్రమే దాన్ని తెరవగలరనిపించింది... కాదుకాదు... అనుకుంటున్నానంతే...''


చురుగ్గా చూశాడు గంగాధర్. ఆ చూపులో దెబ్బతిన్న అహాన్ని బట్టతలకింది రెండు కళ్ళు అంతకంటే చురుగ్గా పసికట్టేశాయి.

'ఎస్... ఖచ్చితంగా మీరు ఆ 'సేఫ్'ని తెరుస్తారని చెప్పలేను. ఇదో ప్రయత్నం మాత్రమే' అన్నాడు.

'ప్రయత్నించి ఓడిపోవడం నా జాతకంలో లేదు' గంగాధర్ నెమ్మదిగానే అన్నా 'అహం' స్పష్టంగా వినిపించిందా మాటల్లో.

'దెన్... ఇటీజ్ ఎ బెట్!'

గంగాధర్ కనుబొమ్మలు ముడుచుకున్నాయి. తన అహాన్ని రెచ్చగొట్టి పనిచేయించుకునే ప్రయత్నం చేస్తున్నాడేమో!'



అతడు మాటలు కూడగట్టుకుంటూ అన్నాడు. "మీ ఒక్క రూపాయికి నేను పదివేలు 'పందెం' కాస్తున్నాను. ఓడిపోతే మీకు పోయేదేమీ లేదు. కేవలం ఒక్కరూపాయి. గెలిస్తే, అంటే మీరు 'సేఫ్'ని తెరవగలిగితే పదివేలు నేను మీకిస్తాను. ఒకరికింద పనిచేస్తున్నావనే ఫీలింగ్ కూడా మీకుండదు. ఏమంటారు?"

గంగాధర్ పెదవులు సన్నగా విచ్చుకున్నాయి. "చాలా తెలివిగా నన్ను ఉపయోగించుకుంటున్నారు"

"నోనో... అలాంటిదేం లేదు. ఇటీజ్ మై బిజినెస్. అంతే?"

"చెప్పండి" గ్లాసందుకుని సిప్ చేశాడు.

అతడు గ్లాసులో ఉన్న విస్కీని రెండు గుటకల్లో మింగేసి మరో సిగార్ అంటించుకుని దగ్గరికి జరిగాడు.

"ఈ నగరంలో 'సేట్ చమన్‌లాల్' అనే ధనవంతుడున్నాడు. అతని సేఫ్‌లో ఓ ప్రాచీన కళాఖండం ఉంది. జేబులో పట్టేటంత చిన్నవిగ్రహం ఉంది. నేనిచ్చే 'డూప్లికేట్ విగ్రహాన్ని' అందులో పెట్టేసి ఒరిజినల్ తెచ్చి నాకివ్వాలి.

"అంటే కేవలం సేఫ్ తెరవడమేకాదు. మొత్తం పనిచేయాలి"

"అఫ్‌కోర్స్!"

"అయితే పదివేలు చాలా తక్కువ"

"ఎంత కావాలి?"

"ముప్పయ్"

"నో... పదిహేను"

"ఇరవై అయిదు"

"ఇరవై... అంతకంటే ఎక్కువ గిట్టుబాటుకాదు"

"సరే..."

"మరో విషయం ఆ సేఫ్‌లోంచి నగలు, డబ్బు— ఏవయినా ఉన్నా, ముట్టుకోగూడదు"

"ఎందుకు?" ఇబ్బందిగా అడిగాడు.

"దొంగతనం జరిగినట్టు తెలిసిన మరుక్షణం పోలీసులు 'ఇంటరాగేట్' చేయబోయే పాత క్రిమినల్స్‌లో మీరుకూడా ఉంటారు. నా గురించి మీకేం తెలియకపోయినా అలా జరగడం మీకు, నాకు మంచిది కాదు"

"అలాగే, కాని నాదో సందేహం. నాకిచ్చే డబ్బు ఆ సేఠ్‌కే ఇచ్చి మీరా వస్తువుని కొనుక్కోవచ్చుగా. ఎందుకీ శ్రమంతా?"

"ఆ ప్రయత్నం చేశాను. కాని ఫలించలేదు"

"ఎందుకు? ధర కుదరలేదా?"

"ఈ ప్రాచీన వస్తువులకు ఒక ధరంటూ వుండదు. అమ్మేవాడి అవసరం కొనేవాడి 'ఓస్టూ...' ఇవే వాటి ధర కడతాయి. అతనికి అమ్మే అవసరం లేదు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దానికి చెందిన దాన్ని వదులుకోవడానికి కెవరూ ఇష్టపడరు''

"ప్రతి వస్తువుకూ ప్రపంచంలో ఓ ధరంటూ వుంటుందిగా! అలాగే దీనికీ....'

అతని మాటలని మధ్యలో తుంచేస్తూ అన్నాడు "చూడండి ఇవన్నీ మీకు సంబంధించిన విషయాలు కావు. పనెప్పుడు చేస్తారో

చెప్పండి''

''ముందు వివరాలు సేకరించాలి. ఆ తర్వాత చెప్తాను''

''మీకా శ్రమ అవసరం లేదు'' అంటూ బ్రీఫ్‌కేస్ తెరిచి ఒక కవరందించాడు. ''ఇక్కడ తెరవకండి. హోటల్ సన్‌షైన్‌లో రూమ్ నెం 402 కెళ్ళండి. అక్కడ తీరిగ్గా చూసుకోవచ్చు''.

''నేనా హోటల్లో ఎందుకుండాలి. నాకో గది ఉందీ ఊళ్ళో''

''ఆ హోటలు గదిలోంచి చూస్తే రోడ్డుకావల ప్రక్కన సేఠ్ చమన్‌లాల్ ఇల్లు కనిపిస్తుంది. బాగా అబ్జర్వ్ చేసి పథకం వేసుకోవచ్చు.

''చాలా దూరం ఆలోచించారు'' మెచ్చుకోలుగా అన్నాడు.

''నేనెప్పుడూ అలాగే ఆలోచిస్తాను. మీ గదిలో 'ఇషా' అంటే ఇందాక చూసిన అమ్మాయి కూడా ఉంటుంది. ఆమెతో కారుకూడా ఏర్పాటుచేశాను''

''ఇషా ఎందుకు? మరొకరు నా పనిలో జోక్యం చేసుకోవడం నాకిష్టం ఉండదు''

''మీ పని కద్దురాదు. ఆమెకీ విషయం గురించి ఏమీ తెలియదు. మీరే పని చెప్పినా మారు మాట్లాడకుండా చేస్తుంది. 'నమ్మకమయిన మనిషి'

'నమ్మకమైన మనిషి' నవ్వాడు 'మీకా? నాకా?'

అతడు కాసేపు మౌనంగా ఉన్నాడు. 'మనకు ఒకరిమీద ఒకరికి నమ్మకం ఉంటే మంచిది. ఒకవేళ ఆమె [illegible] నుకుంటే మన పందెం విషయం మర్చిపోదాం'' అన్నాడు సీరియస్‌గా.

పరిస్థితి మరోలా మారిపోతుందని గ్రహించాడు గంగాధర్. తనకి ప్రస్తుతం డబ్బు కావాలి. 'వెల్! నేను మరీ పట్టుదలకుపోయే మనిషిని కాదు. కాని, ఏదయినా మోసం జరిగితే... అదే 'పందెం' విషయంలో. ఆ పందెం కాసిన వాలుకను కోసిపారేసేందుకు



## ఆడవారి మాటలు

తండ్రితో అన్నాడు పింకూ—
''అప్పుడప్పుడు మీరు చెప్పేది చాలా రైట్ డాడీ!
[illegible] వాళ్ళు చెప్పే మాటలు అసలే నమ్మకూడదు!''
''[illegible]
మాటలు?!''
''నిన్న స్కూల్లో మా టీచరు నాలుగూ నాలుగూ
[illegible]

వెనుకాడను''

''ఆవేశం వద్దు... పనిచేసి చూపించు... అప్పుడు మాట్లాడు''

''మిమ్మల్ని మళ్ళీ కల్సుకోవాలంటే ఎలా?''

''ఇషాకు చెప్పండి''

''మీ పేరూ... ఫోన్ నెంబరూ...''

''అవసరం లేదు''

అతనికి తన గురించిన వివారాలివ్వటం ఇష్టం లేదని అర్థమయింది. లేచి నిలబడ్డాడు.

* * *

'హోటల్ సన్‌షైన్'లో ఆ గది నాలుగో అంతస్తులో ఉంది. బెల్ నొక్కిన అర క్షణానికి తలుపు తెరుచుకుంది. నీలిరంగు 'నైట్ రోబ్'లో ఇషా ప్రత్యక్షమయింది.

అతడు లోపలికెళ్ళగానే తలుపు మూసేసింది.

టేబిలుమీద డిన్నరు రెడీగా కనిపిస్తోంది

ఓ నైట్ రోబ్ అతనిక్కూడా అందించింది.

అతడు భోజనం పూర్తిచేస్తూ ఆమెకేసి చూశాడు.

రాజుముందు పరిచారికలా నిలబడింది.

''ఏమయినా కావాలా?'' అడిగింది వినయంగా.

''వద్దు''

అతడు భోజనం పూర్తిచేసి సిగరెట్ వెలిగించుకుని కిటికీ దగ్గరకెళ్ళి నిలబడ్డాడు. బయట చాలా బిల్డింగులున్నాయి. అంతెత్తు నుండి చూస్తుంటే కొన్ని బిల్డింగుల్లోని తోటల్లో, వరండాల్లో వెలిగే లైట్లు ఆ ప్రదేశాలని స్పష్టంగా చూపిస్తున్నాయి. పగలయితే ఇంకా స్పష్టంగా కనిపిస్తుంది. కాని 'సేట్ చమన్‌లాల్' ఇల్లు ఏదో ఎలా తెలుస్తుంది?' ఖైవ్ః చూసుకున్నాడు పది న్నర.

ఆమె అతనిముందుకొచ్చింది. ''ఏమయినా కావాలా?''

క్షణం తెల్లబోయాడు. దుస్తులెప్పుడు మార్చుకుందో తెలీదు.

నీటిపొరలాంటి నైట్‌గౌన్‌లో నగ్నంగా.

పల్చటి మేఘంచాటు నక్షత్రాల్లా తొంగి చూస్తున్నాయి అందాలు.

''ఏమయినా చేయాలా?'' వినయంగా అడిగింది.

''ఏం చేయగలవ్?''

మాట్లాడకుండా కళ్ళల్లోకి చూసింది.

'ఎందుకలా చూస్తోంది?' అతనికి సమాధానం తట్టేలోపున నైట్‌గౌన్ విప్పేసింది.

నున్నగా మెరిసే వెచ్చటి వళ్ళు. ఎక్కడా ఓ నిలువుగీత గీసే ఆస్కారం లేని యవ్వనపు ఎత్తువంపులు, ఎత్తయిన ఎద. ఎదకింద అగాథంలోకి విసిరేయబడి మెరుస్తున్న మణిలాంటి నాభి. పొడవుగా, దృఢంగా, సెక్సీగా ఉన్న కాళ్ళని సగం చూసినా చాలు. ఎవరయినా ఇట్టే స్వప్నలోకంలోకి జారిపోతారు. అలాంటి అందం ఆహ్వానిస్తుంటే అతడూ క్షణంకాలం చలించాడు. మౌనంగా నిలబడ్డాడు.

ఆమె అతనికి దగ్గరగా వచ్చింది. ఆమె ఎద చివరికే, అతని ఛాతీకీ మధ్య మిగిలిన అరంగుళం ఖాళీ స్థలంలో గాలి ఆవిరయిపోతోంది. చలిమంట ముందు నిలబడి వెచ్చబ

డుతున్న అనుభూతి

"చెప్పింది చేస్తావా?" అడిగాడు.

తలూపింది.

"బట్టలేసుకుని పడుకో. నన్ను డిస్టర్బ్ చేయకు" ఆమెను వదిలేసి వెళ్ళి కవరు తెరిచాడు.

అందులో సేఫ్ ఫోటో, బిల్డింగు ప్లాన్, ఓ చిన్న విగ్రహం... నల్లరాతితో చేసిన బుద్ధుడి విగ్రహం ఉన్నాయి. అది 'డూప్లికేటు' అని అర్ధం చేసుకున్నాడు. ఆరంగుళాల పొడవు, నాలుగంగుళాళ వెడల్పు, రెండంగుళాల మందం. 'అలాంటివి చాలా చూశాడు తను. సాధారణంగా 'డెకరేషన్' వస్తువుల మ్మే ఏ షాపులోనైనా దొరుకుతుంది. ఈ మాత్రం దానికి ఎందుకింత డబ్బులిచ్చి కొంటారో తెలియదు. ఎవరి పిచ్చి వాళ్ళకానందం'

సేఫ్ ఫోటోని పరీక్షగా చూశాడు. 1928 'హాంగ్‌మన్' మోడల్. తనెప్పుడూ అలాంటిదాన్ని తెరవలేదు. 'కష్టం' అని మాత్రం తెలుసు. నిజంగానే తనకో ఛాలెంజ్!

ప్లాన్‌ని టేబిలుమీద పరిచి చూశాడు. వివరంగా గీయబడింది. ఆరడుగుల ఎత్తయిన ప్రహరీగోడ, పైన ఫెన్సింగ్, ఇంటికి నాలుగువైపులా తోట, విశాలమైన గదులు, సేఫ్ పెట్టిన గది మార్క్ చేయబడి ఉంది. అదే సేఠ్ బెడ్‌రూమ్‌కూడా.

బిల్డింగ్ ఫోటోని పట్టుకుని కిటికీ దగ్గరకెళ్ళి చూశాడు.

సేఠ్ ఇల్లు సులభంగా గుర్తుపట్టాడు. ఆ బిల్డింగులో ఇంకా లైట్లు వెలుగుతున్నాయి.


అంతలో 'ఇషా' బైనాక్యులర్స్ తెచ్చి అందించింది.

"గుడ్! తెలివయిందానివే" అంటూ తీసుకున్నాడు.

ఆమె వెళ్ళి బెడ్‌మీద పడుకుంది.

లైట్లన్నీ తీసేసి సిగరెట్ పీలుస్తూ కిటికీ దగ్గర కూర్చున్నాడు.

సేఠ్ ఇంట్లో దాదాపు పన్నెండు గంటల



## ఎగిరేవాయువు

చాలా క్రీడోత్సవాలలో గాలిలోకి బెలూన్లు వదులుతూ ఉంటారు! వెంటనే అవి ఎంతో వేగంగా ఆకాశంలోకి వెళ్ళిపోతాయి. మామూలుగా బెలూన్లలో గాలి నింపితే అవి పైకి ఎగరవు! మరి పైకి వెళ్ళే బెలూన్లలో నింపే వాయువు ఏమిటో తెలుసా? ఆ వాయువు పేరు హీలియం. ఇది గాలికన్నా తేలికైనది! ఏ ఇతర పదార్థంతోనూ చర్య పొందని జడత్వం కలిగిన వాయువు! గాలికన్నా తేలికైన గుణం ఉన్నందువల్లనే... దీనితో నింపిన బెలూన్లు అలా పైకి వెళ్ళిపోతాయి! హైడ్రోజన్ వాయువుకు కూడా ఇలాంటి గుణమే ఉన్నా... దానికి పేలేగుణం ఉన్నందువల్ల దానిని వాడరు.

—ఆర్బీయన్

కి లైట్లన్నీ ఆరిపోయాయి. కాని, కాంపౌండు గోడమీద నాలుగువైపులా ఒక్కోలైటు వెలుగుతూనే ఉన్నాయి. ఉదయం నాలుగున్నరకి ఆ ఇంట్లో మొదటి లైటు వెలిగింది... ఒంటింట్లో. అయిదున్నరకి అతని బెడ్‌రూమ్ లైట్ వెలిగింది. మధ్యలో పన్నెండున్నరకి 'వాచ్‌మన్' ఒకసారి టార్చిలైటుతో బిల్డింగుచుట్టూ తిరిగివచ్చాడు. 'డాబర్‌మన్' యధేచ్ఛగా కాంపౌండు లోపల తిరుగుతోంది. ఓ పనివాడు 'పోర్టికో'లోనే పడుకున్నాడు

అన్నీ మనసులో జాగ్రత్తగా 'నోట్' చేసుకుని అప్పుడు పడుకున్నాడు గంగాధర్. పక్కనే పురివిప్పిన అందంలా 'ఇషా' పడుకున్నా పట్టించుకోలేదు. మరో సమయంలో అయితే ఇలాంటి అవకాశాన్ని వదిలేవాడు కాదు. కాని 'పనిలో' ఉన్నప్పుడు పరధ్యానం పనికిరాదు అనే సిద్ధాంతం తనది. పైగా నిద్ర ముంచుకొస్తోంది. ఐదు నిమిషాల్లో నిద్రలోకి జారుకున్నాడు. కాని 'పాముచెవులు' అతనివి. అలాకాకపోతే చాలాసార్లు ప్రమాదాల్లో ఇరుక్కునేవాడే! శరీరం మంచంమీద పడ్డాక కళ్ళు నిద్రపోతున్నా, మెదడు ఆలోచిస్తుంటే చెవులు కాపలా కాస్తుంటాయి. అందుకే అతడు మామూలు దొంగ కాదు... గజదొంగ!

ఎప్పుడో ఆమె నెమ్మదిగా లేచింది. అంతకంటే నెమ్మదిగా ఒక నెంబర్‌కి డయల్ చేసి చిన్నగా మాట్లాడింది.

''హలో! నేను...''

''....''

''నిద్రపోతున్నాడు. ఐదున్నర వరకూ కిటికీ దగ్గర కూర్చున్నాడు.''

''....''

''కనిపెడుతున్నాగా''

''....''

''నో... కనీసం నన్ను ముట్టుకోలేదు కూడా''

''....''

''అలాగే!'' ఫోన్ పెట్టేసింది.

ఈ మాటలన్నీ అతని చెవులు విన్నాయి. మెదడు ఆలోచిస్తోంది. తనమీద రఃమెను నిఘా వేయాల్సిన అవసరం ఏమొచ్చింది? రెండు కారణాలు తోచాయి. ఒకటి తనమీద నమ్మకం లేకపోవచ్చు. అంటే దొంగతనం చేశాక దాన్ని తీసుకుని పారిపోతానని అనుమానం? ఎంత నిజాయితీగా ఉన్నా దొంగని ఎవడూ నమ్మడు. రెండోది ఆ విగ్రహం చాలా విలువైన వస్తువు అయివుండవచ్చు. అదే నిజమైతే తను చాలా తక్కువ మొత్తానికి 'పందెం' కాశాడేమో! ఒకసారి 'విక్టర్'ని అడిగి తెలుసుకుంటే మంచిది. పురాతన వస్తువుల విషయంలో వాడికి చాలా విషయాలు తెలుసు. వాడి (దొంగ) వ్యాపారమే అది.

గంట తర్వాత లేచి స్నానం, భోజనం చేసి బయటికెళ్తుంటే ఆమె అడిగింది.

''ఎక్కడికి?''

''షాపింగ్‌కి''

''ఏమైనా కావాలంటే నన్ను తెచ్చి ఇవ్వమన్నారు''

''చాలాకావాలి. నేనే వెళ్తాను'' అని బయటపడ్డాడు.

ఆమెగానీ తనని 'ఫాలో' చేయాలనుకుంటే బట్టలు మార్చుకుని బయటకు రావడానికి కనీసం ఒక్క నిముషం పడుతుంది.

అరనిముషం చాలు. తను ఆమెకు కనిపించకుండా పోవడానికి లిఫ్ట్ దిగి రిసెప్షన్‌లోంచి బయటకొచ్చాడు. ఎదురుగా కనబడ్డ ఆటో ఎక్కి వెళ్ళిపోయాడు.

గంట షాపింగ్ చేసి తన కవసరమైనవి కొనుక్కున్నాడు. 'విక్టర్' నడిగి విగ్రహం ధర కొనుక్కోవాలనుంది గాని, దాన్ని చూడకుండా అతడు మాత్రం ఎలా చెప్పగలడు? కొన్ని షాపులు తిరిగి తిరిగి సాయంత్రం ఆరింటికల్లా ముమ్మూర్తులా అలాంటి విగ్రహాన్ని నూటయాభై రూపాయలు పెట్టి కొని మరీ 'విక్టర్'ని కలిశాడు. 'ఆ మాత్రం ఖర్చు పెట్టకపోతే తను చాలా నష్టపోవాల్సి వస్తుంది మరి!'

"దొంగసొమ్ము. ఇరవైవేలిచ్చి కొన్నాను. ఎంత గిట్టుబాటవుతుందో చెప్పు" అని అడిగాడు విక్టర్‌కి దాన్ని చూపించి.

దాన్నోసారి పరీక్షగా చూసి తేలిగ్గా నవ్వాడు విక్టర్. "అంతెందుకిచ్చావ్... వేస్ట్. ఇది డూప్లికేటు... ఒరిజనల్ చాలా బరువుంటుంది"

"క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం నాటిదని చెప్పాడు"

పగలబడి నవ్వాడు విక్టర్.


"సారీ గురూ! నిన్నెవరో మోసం చేశారు. ఇలాంటి ప్రాచీన బుద్ధ విగ్రహాలు మన దేశంలో చాలా తక్కువ ఉన్నాయి. వేళ్ళమీద లెక్కెట్టవచ్చు. వీటిని సొంతం చేసుకోవడానికి మూడు లక్షల వరకు ఇచ్చే శ్రీమంతులున్నారు. అలాంటిది. ఈ తల మాసిన వెధవా ఇరవే వేలకు అమ్మడు. వెళ్ళు, వెళ్ళి నీ డబ్బు వసూలుచేసుకో."

"అలాగే" అంటూ తెల్లమొహంతో దాన్ని తీసుకుని తన 'ఇంటి' దారిపట్టాడు. బీరువాలో పెట్టేసి హోటల్‌కు చేరుకున్నాడు.

రాత్రి ఎనిమిది గంటలకి 'అతడు' ఫోన్ చేశాడు.

'అనవసరంగా మీరు బైటకు వెళ్ళకండి" అన్నాడు.

అది మర్యాదో, హెచ్చరికో అర్థం కాలేదు. అయినా గంగాధర్ ఆ మాటలని



పట్టించుకోలేదు.

"ఇక్కడ పరిస్థితులు చూస్తుంటే చాలా కష్టమనిపిస్తోంది" అన్నాడు.

"అంటే!?"

"అనుకున్న దానికంటే ఎక్కువ శ్రమ పడాల్సి వస్తుంది. ముప్పయ్ కి తగ్గితే..." అంటూ నసిగాడు.

"ముందు ఒప్పుకున్నారుగా"

"అందుకే బాధపడుతున్నాను. ఒకసారి ఆలోచించండి"

"ఇరవై అయిదు"

"సారీ" అతడు ఒప్పుకుని తీర్తాడని బాగా తెలుసు. కనీసం మూడు లక్షల్లో 'టెన్ పర్సెంట్' గిట్టుబాటు లేకుండా అదేం బిజినెస్?

కొంచెం చిరాకు పడ్డట్టు అన్నాడతడు "సరే, ఎప్పుడు?"

"మరో నాలుగైదు రోజుల్లో. డబ్బు రెడీ పెట్టుకోండి"

"మీకు ఆత్మవిశ్వాసం ఎక్కువ" ఫోన్ కోపంగా పెట్టేశాడు.

మరోసారి తనని రెచ్చగొట్టాడు అనుకున్నాడు.

రాత్రి పన్నెండున్నరకి కిటికీదగ్గర కూర్చుని బైనాక్యులర్స్‌లో చూస్తున్నాడు. వాచ్ మన్ 'టార్చ్‌లైట్'తో ఓసారి భవనంచుట్టూ తిరిగి గేటుదగ్గరకు చేరుకున్నాడు. 'డాబర్ మన్' ఏ చెట్టు నీడలోనో ఉంటుందని ఊహించాడు.

పదిహేను నిముషాలయ్యాక గంగాధర్ 'ఇషా'తో కలిసి బయటకు నడిచాడు. చేతిలో ఓ పేకెట్ ఉంది. మరో అయిదు నిమిషాల్లో వాళ్ళ కారు సేట్ చమన్‌లాల్ ఇంటివెనుక కాంపౌండు గోడకు దగ్గరగా ఆగింది. పెకెట్లో ఉన్న పెద్ద పెద్ద మాంసం ముక్కలు ఐదారు కాంపౌండు లోపలికి విసిరేశాడు. కారు మళ్ళీ కదిలింది.

అరగంట తర్వాత వాసన చూస్తూ వచ్చిన డాబర్ మన్ ఓ ముక్కని నోట్లో కరుచుకుని వెళ్ళడం అతనికి బైనాక్యులర్స్ లో కనిపించింది. నవ్వుకున్నాడు.

అలా మూడు రోజులు గడిచాయి. ప్రతి రాత్రి అదే సమయానికి అక్కడే మాంసం ముక్కలు విసిరేయడం రొటీన్‌గా జరిగిపోతోంది.

నాలుగోరోజు ఇషా బాత్‌రూమ్‌లో స్నానం చేస్తోంది.

"మాంసం తీసుకురావడానికి వెళ్తున్నాను" బిగ్గరగా అన్నాడు.

"నేనూ వస్తాను" వినిపించింది.

"అవసరం లేదు" అని బయటపడ్డాడు.

బజార్లో మాంసం కొని తన ఇంటికెళ్ళాడు. బీరువాలోంచి మారుతాళం చెవులు, పనిముట్లూ, మరికొన్ని వస్తువులూ తీసి చిన్న ఎయిర్ బ్యాగ్‌లో వేసి భుజానికి తగిలించుకున్నాడు. 'ఒకవేళ తను ఆ సేఫ్‌ని తెరవలేకపోతే!' అన్న అనుమానం అతణ్ణి వేధిస్తోంది. 'అంతకంటే అవమానం మరొకటుంటుందా?' కాసేపు ఆలోచించాడు. అంత డబ్బు వదులుకోవడం అతనికి ఎంత మాత్రం ఇష్టం లేదు. ఏదో చేయాలి అనుకుంటూ హాంగరుకున్న వల్ల జెర్కిన్ తీసుకున్నాడు. దానిలోపల వీపువెపు పెద్ద

జేబు ఉంది. బీరువాలోంచి మరో వస్తువుని తీసి అందులో వేసి తొడుక్కుని హోటలుకి తిరిగొచ్చాడు.

* * *

రాత్రి ఒంటిగంట.

నగరం ప్రశాంతంగా నిద్రపోవడం లేదు. నాగరికులు రాత్రుళ్ళు చేసే అనాగరికమైన పనులన్నీ చేసేసి కాళ్ళు బార్లాజాపి పడుకున్నాక, ఆ రాత్రికి గండం గడిచినట్టు నగరం నిట్టూరుస్తోంది.

గంగాధర్ సేట్ చమన్‌లాల్ భవనాన్ని తదేకంగా చూస్తున్నాడు. అప్పటికే వాచ్‌మన్ ఓ రౌండ్ కొట్టి గేటు దగ్గరకు చేరుకున్నాడు.

ఇషాకు ఏంచేయాలో చెప్పి పంపించాడు. ఆమె ఒక్కతే కార్లో వెళ్ళి ఎప్పటిలాగే ఓ పెద్ద మాంసం ముక్కను కాంపౌండులోకి విసిరేసి వచ్చింది. డాబర్‌మన్ అలవాటుగా ఎదురుచూడటం, మాంసాన్ని నోట్లో పెట్టుకుని వెళ్ళిపోవడం అతడు బైనాక్యులర్స్‌లో చూస్తూనే ఉన్నాడు.

పదిహేను నిమిషాలు ఓపిగ్గా కూర్చున్నాడు. తర్వాత కవర్లోంచి అతడు ఇచ్చిన విగ్రహాన్ని తీసి తన ఎయిర్‌బ్యాగ్‌లోవేసుకుని ఆమెతో కార్లో వెళ్ళాడు. కాంపౌండు గోడదగ్గర దిగి ఆమెను మూడున్నరకు రమ్మని చెప్పి పంపించేశాడు.

ఒక్క ఉదుటున గోడపైకి ప్రాకాడు. ఫెన్సింగ్ తీగలూ... అవీ ఎప్పుడూ ఉండేవే! లాఘవంగా కిందికి దిగాడు. చేతిలో కత్తి రెడీగా ఉంది. ఏ కారణం చేతయినా కుక్క మాంసం తినకపోతే ఎటాక్ చేస్తుంది. తింటే పడుకుంటుంది. ఎందుకంటే దానికి మత్తుమందు కలిపాడు. పోతే, మరో ప్రమాదం పనివాడినుండి వాడు పడుకున్నాడు. కాని నిద్రపోయాడో లేదో తెలియదు. అవసరమయితే కత్తివాడక తప్పదు. ఆ తర్వాత దొంగతనం చేసే అవకాశం ఉండదు. వాడు తనని గమనించేకంటే ముందువాణ్ణి తను సమీపించగలిగితే సగం పనయిపోయిన



## బాధ

రామలక్ష్మితో బాధగా అంది అచ్యుతాంబ—

"మావారు చీటికీ మాటికీ నన్ను తిడ్తూనే ఉంటారు..."

"అలాగా! మావారు మీవారిలా కాదు! నేను కొత్త చీర కొన్నప్పుడు మాత్రం ఎందుకలా డబ్బులు తగలేస్తావ్ అని కేకవేస్తారంతే!"

"ఆ లెక్కన నాత పోలిస్తే నువ్ అదృష్టవంతురాలివే!"

"ఏం అదృష్టంలే నా బొంద! నేను రోజూ కొత్తచీర కొంటూనే ఉంటాను"

—ఎం.రాధాకిషన్

ట్టే.

డాబర్‌మన్ రాలేదు. అడుగులో అడుగు వేసుకుంటూ చెట్లని చాటుచేసుకుంటూ ముందు తలుపు దగ్గరికి చేరుకున్నాడు. పనివాడు అక్కడే పడుకున్నాడు. చేతిరుమాల్లో క్లోరోఫాం పోసి పనివాడి ముక్కుకి అంగుళం దూరంలో పట్టుకుని వాసన చూపెట్టాడు. నిమిషం కూడా కాకుండా తలవాల్చేశాడు.

మెయిన్‌గేటు వైపు చూశాడు. ఓ వాచ్‌మన్ నిద్రపోతుంటే మరోడు బీడీ కావచ్చు కాలుస్తున్నాడు. తను ఉన్న బాల్కనీలో ఎక్కువ వెలుతురు లేదు. తలుపు బయటనుండి గొళ్ళెం పెట్టే ఉంది. ఓ తలుపు సగం తెరిచి లోపలికెళ్తూనే మూసేశాడు. రోజూ ఉదయం నాలుగున్నరకు లేచి పనివాడి కోసం తలుపులు తెరవటానికి బద్ధకించి పనివాణ్ణే ఇక్కడే అట్టేపెట్టుకుని ఉంటాడు చమన్‌లాల్. అది తనకీవిధంగా ఉపయోగపడింది.

బెడ్‌రూమ్‌కి 'టూ—వే—లాక్' ఉంది. బయటనుండి లోపలినుండి కూడా వేయవచ్చు, తీయవచ్చు. అలాంటివి లక్ష తీయగలడు తను. సునాయాసంగా, నిశ్శబ్దంగా తీసి లోపలికి వెళ్ళాడు. చిన్న ఎర్రలైటు వెలుగుతోంది. చాలా విలాసవంతంగా కనిపిస్తున్న బెడ్‌రూమ్ నిద్రపోతున్న చమన్‌లాల్‌ని, అతని భార్యనీ క్లోరోఫాంతో మత్తులోకి పంపించాడు.

ఓ మూల 1926 మోడల్ హాంగ్‌మన్ సేఫ్‌ని జాగ్రత్తగా పరిశీలించాడు. కొద్ది దూరంలో ఉన్న 'అలారమ్ బెల్'ని విప్పి వైర్లని తప్పించాడు.

తిరిగ్గా సేఫ్‌ముందు కూర్చుని బ్యాగ్‌లోంచి మారుతాళాలు, సనిముట్లూ తీశాడు. కిటికీలకు కర్టెన్లుండటంవల్ల తను బయటికి కనిపించే అవకాశం లేదు. టైమ్ రెండవుతోంది. ఇంకా గంటన్నర సమయం ఉంది. తాళం తెరిచే ప్రయత్నం చేయసాగాడు. అరగంట... గంట. మరో పదిహేను నిమిషాలు. అతని ప్రయత్నం ఫలించలేదు. ఏం చేయాలో పాలుపోవడం లేదు గంగాధర్‌కి. సమయం వేగంగా కదిలిపోతోంది. గొప్ప అవమానం అనిపించింది. ఆ సేఫ్‌ని తయారుచేసినవాణ్ణి అభినందించకుండా ఉండలేకపోయాడు. ఎయిర్ కండిషన్డ్ గదిలోకూడా నుదుటికి చెమట్లు పట్టాయి. తుడుచుకుంటూ అన్నీ సర్దుకుని చివరికి లేచి నిలబడ్డాడు

లాభంలేదు తను ఓడిపోయాడు. కాని ఏదో చేయాలి. ఇంత కష్టపడి ఒరిజనల్ విగ్రహాన్ని ఓ చూపయినా చూడకుండా పోవడానికి మనస్కరించడం లేదు.

కాసేపు ఆలోచించి ఓ నిశ్చయానికొచ్చాడు. చమన్‌లాల్ తలగడ క్రింద, పరుపుకిందా అందినంతవరకు చేయి దూర్చి వెతికాడు. అతనిక్కావల్సింది దొరకలేదు. అతని నైట్‌గౌన్ జేబులు, మొలతాడు దగ్గరా తడిమి చూశాడ. లాభం లేకపోయింది. ఇంత పకడ్బందీగా ఉన్న చమన్‌లాల్ మొహం కేసి మెచ్చుకోలుగా చూశాడు. మొహంనిండా ఐశ్వర్యపు కళ. మెడలో లావుపాటి బంగారు గొలుసు. మెడవంపులోకి చొచ్చుకుపోతున్న ఆ గొలుసులో... సగం

మెడ కిందికిపోయి కనిపిస్తున్న ఓ తాళం చెవి. అతని కళ్ళు మెరిశాయి. నెమ్మదిగా గొలుసు విడదీసి తాళం చెవి తీసుకెళ్ళి ట్రై చేశాడు. 'సేఫ్' సులభంగా తెరుచుకుంది. బెల్ మ్రోగలేదు.

లోపల బుద్ధుడి విగ్రహం. 'అచ్చు తను తెచ్చిన లాంటిదే! బట్టతలాయన సెలెక్షన్‌కి మనసులో మెచ్చుకోకుండా ఉండలేకపోయాడు. కాని... ఆలోచనలో పడ్డాడు. 'ఇప్పుడు తను గెలిచినట్టా? ఓడిపోయినట్టా? నిస్సందేహంగా ఓడిపోయినట్టే!'

నిమిషంతర్వాత తిరిగి తాళం వేసి, బెల్‌కి వైర్లు కనెక్ట్ చేసి, తాళం చెవిని మామూలుగా చమన్‌లాల్ గొలుసుకి వేసి ఓసారి చుట్టూ పరికించి చూశాడు. వేలిముద్రలు పడే అవకాశం ఉన్నచోట్ల జాగ్రత్తగా తుడిచేశాడు. బయటికి వెళ్తూ తలుపు తాళం వేశాడు. అతనికిప్పుడు తృప్తిగా ఉంది. 'ఓ దొంగ ఆ ఇంట్లోకి ప్రవేశించినట్టు ఎవరికీ అనుమానం వచ్చే అవకాశం లేదు'

చెప్పిన ప్రకారం ఇషా కారులో సిద్ధంగా ఉంది. చకచకా వెళ్ళి కూర్చున్నాడు. లోపల బట్టతలాయన వుండటం చూసి ఆశ్చర్యపోయాడు. కారు వేగంగా బయలుదేరింది.

"ఇప్పుడు నేను రావడం మీకేమయినా ఇబ్బందా?" అడిగాడాయన.

"నో..." మామూలుగా కనిపించే ప్రయత్నం చేశాడు గంగాధర్.

"డోంట్‌వర్రీ, ఇలాంటి విషయాల్లో జాప్యం జరగడం మంచిది కాదని నా ఉద్దేశం"

"....."

"తెచ్చావా?"

క్షణం అతని కళ్ళలోకి చూశాడు. "మన పందెం గుర్తుందనుకుంటాను. కారాపమనండి"

అతని ఓ సైగతో ఇషా కారాపింది.

"వెల్!" అతడు వంద రూపాయల కట్టలు మూడు తీసి ఇద్దరి మధ్యన పెట్టాడు "ఇప్పుడు సరేనా?"

ఆ కట్టలని ఓసారి మృదువుగా స్పృశించా




## నిద్రముఖ్యం

మనిషికి ఆహారం ఎంత అవసరమో నిద్ర కూడా అంతే అవసరం! కొందరు చాలా రోజులు ఆహారం లేకుండా బ్రతకగలరు! మరికొందరు నిద్రలేకుండా బ్రతకగలరు. ఒకవేళ మిమ్మల్నెవరైనా నిద్ర, ఆహారంలో ఏదో ఒకటి వదులుకోమని అడిగితే ఆహారాన్ని వదులుకోండి గానీ... నిద్రను మాత్రం వదలద్దు! ఎందుకంటే మనిషికి ఆహారం కంటే... నిద్రే ఎక్కువ అవసరం! పదిహేను రోజులు ఆహారం తినకపోతే చనిపోకపోవచ్చుకానీ నిద్రలేకపోతే మాత్రం చావు ఖాయం!

—ఆర్పీయస్

డు.

"కమాన్... త్వరగా ఇవ్వు"

బ్యాగ్‌లోంచి విగ్రహాన్ని తీసి అతనికందించాడు.

దాన్నతడు పరీక్షిస్తుంటే గంగాధర్ వేళ్ళు కట్టలని తాకుతూనే ఉన్నాడు.

"యూ చీట్! ఇది... ఇది... నేను ఇచ్చిన విగ్రహమే!!" కోపంగా అన్నాడతడు.

"అవును. మీరే గెలిచారు. కంగ్రాట్స్" నేను సేఫ్‌ని తెరవలేకపోయాను.

"నిజంగా....!"

"నిజమే! నేను తెరవలేని సేఫ్‌ని చూడటం ఇదే మొదటిసారి"

అతని కళ్ళల్లో కోపం పోయి నిరాశ చోటుచేసుకుంది. "ముందే చెప్పానుగా...నీ వల్లకాదని... ఇదో ప్రయత్నం మాత్రమేనని ..."

"సారీ" అవమానంగా తలదించుకున్నాడు.

"ఈ విషయం మన మధ్యనే ఉండనీ" అంటూ ఓ వెయ్యి రూపాయలివ్వబోయాడు.

"వద్దు. ఎవరికీ చెప్పను. కానీ... పందెం పందెమే!" అంటూ జేబులోంచి మూడు రూపాయలు తీసి మూడు కట్టలమీద పెట్టాడు.

"గుడ్. నీలాంటి నిజాయితీ ఉన్న దొంగనెప్పుడు చూడలేదు. ఇంకెప్పుడూ నిన్ను నువ్వు అతిగా అంచనా వేసుకోకు" అని దగ్గాడు గొరెల్లా.

"అలాగే" అతడు దిగాక కారు వేగంగా వెళ్ళిపోయింది.

గంగాధర్ నడవసాగాడు.

నడుస్తూ ఆలోచిస్తున్నాడు. తను గెలిస్తే ముప్పయ్ వేలు సంపాదించేవాడు. కాని, ఓడిపోతే మూడు లక్షలు వస్తున్నప్పుడు ఎందుకు గెలవాలి? 'విక్టర్' ఇప్పుడు ఇంట్లో దొరుకుతాడా?

నడక వేగానికి 'జెర్కిన్' వీపు వెనక జేబులో తను తెచ్చిన మరో డూప్లికేట్‌కి బదులు అసలు విగ్రహం బరువుగా కదులుతోంది.

*

